# తుది నిర్ణయం

"మొన్న చూచి వెళ్ళినవారు ఉత్తరం వ్రాశారే!" —పోస్ట్‌మన్ అందించిన కవరు విప్పి చదివిన సుందర్రామయ్యగారన్నారు.

"ఏమిటి వ్రాశారండీ?"—అంటూ ఆత్రుతగా, తడి చేతులు చీరకొంగుకు తుడుచుకొంటూ వచ్చింది కామాక్షమ్మ.

"ఏముంది, పాతపాటే! 'పిల్లైతే నచ్చింది గాని కట్నం సరిపోదు. కాబట్టి మీసంబంధం వద్దు,'' నిస్పృహతో పలికారు సుందర్రామయ్యగారు.

ఆయనకు యాభయ్యోపడి దాటింది. కష్టాలతో, విచారాలతో జుత్తంతా పండిపోయింది. కళ్ళకి చత్వారం జోడు ముక్కుమీదగా జారిపోతూ, "నీకే కాదు, నాకూ వచ్చింది వృద్ధాప్యం; అని చెబుతూన్నట్టుంది. మాసిపోయిన పంచె, దానిమీద చిరుగుల చొక్కా వేసుకున్నారు. కాని ఆయన వదనంలో మాత్రం ఎన్ని కష్టాలనైనా ఎదుర్కొనగల గాంభీర్య ముట్టి పడుతూంది.

కామాక్షమ్మ ఆయన భార్య; సహధర్మచారిణి. ఆమెకు నలభై అయిదేళ్ళుంటాయ్. ఆమె జుత్తుకూడా సగం దాకా నెరసి పోయింది. మాసిన ముతక చీర మీద తెల్లని చుక్కల రవిక—పొట్లమీదిదాకా పోయింది. భర్త అడుగుజాడల్లో నడిచే స్త్రీ—కామాక్షమ్మ. 'పతివ్రత'ంటే సరిపోతుందేమో!

అందరిళ్ళల్లో—ఆడపిల్లను కన్న వారిళ్ళలో వుండేదే! కట్నపిశాచి! ఇది దారుణంగా ఆ దంపతుల నెదుర్కొంది. సామాన్య కుటుంబీకులైన వారు వేలు కట్నం పోసి ఎలా పెళ్ళి చెయ్యగలరు, చెప్పండి? పిల్లైతే చక్కనిచుక్క! కాని, కట్నం విషయంలోనే ప్రతి సంబంధం బెడిసి కొడుతూంది.

శశిరేఖ—వాళ్ళ కొక్కగానొక్క కూతురు. అందమైన పిల్ల. ఇంటర్‌మీడియట్ పాసయి, టైప్, షార్టుహాండూ నేర్చుకుని—అదేదో ఆఫీసులో 'టైపిస్టు'గా వెలగబెడుతూ, ఏదో 'వెన్నీళ్ళకు చెన్నీళ్ళతోడులా'—తండ్రికి కొడుకులా సహాయపడుతూంది. నెలకు నూటయాభైఇస్తారామెకు. వచ్చిన జీతం గృహవెచ్చాలకే సరిపోదు! ఎంతని దాచి పెళ్ళికి కట్నం కూడబెడతారు?

ఆ నాటి ఉత్తరం సంగతి తెలుసుకున్న శశిరేఖ విసురుగా తల్లిదండ్రుల దగ్గఱకొచ్చింది.

"ఏమిటి, నాన్నా? నేను ఇంట్లో వుండడం మీ కిష్టం లేదా?"

అదేమిటమ్మా అలాగంటావు? నువ్వు మాకు బరు



అన్నపూర్ణావారి 'ఆత్మగౌరవం' చిత్రంలో నాగేశ్వరరావు – చలం – అల్లు రామలింగయ్య.

వయ్యా సంబంధాలు చూస్తున్నది?" "ఆడపిల్ల అత్తింటి సొత్తు; అమ్మా; ఎంత చదివినా, ఏమి చేసినా ఆడపిల్ల ఆడపిల్లే! అబలే!! సమర్థుడైన పురుషుని నీడలో తలదాచుకోవలసినదే!!! అంతేగాని, మరో విధంగా కాదమ్మా నీకు సంబంధాలు చూస్తున్నది!" బాధగా జవాబిచ్చారు సుందర్రామయ్యగారు.

"అయితే, ఇదేమిటి నాన్నా? ప్రతీ చవటా వచ్చి చూడడం. తనచూపులతో శల్యపరీక్ష చేసి వెళ్లడం–చివరికి కట్న పిశాచగ్రస్తుడైన తండ్రికిలొంగి పోయి, అతను చెప్పినట్టు గొర్రెలా తలాడించడం, కట్నం చాలదని చివరలో ఉత్తరం ముక్క మన ముఖానకొట్టడం! ఛీ! ఛీ! ఈ పద్ధతేం నాకు నచ్చలేదు, నాన్నా! ఎలాగూ ఈ తండ్రులు కట్నాలకు తమ తనయుల నమ్ముకుంటారు! మనము తగిన కట్నంవాళ్లకి చెల్లించనూ లేము! కాబట్టి, ఇంతటితో నాకు మరి సంబంధాలు చూడకు, నాన్నా! నేను నాకు నచ్చినవాణ్ని, మెచ్చినవాణ్ని–దొరికితే చేసుకుంటాను. లేకుంటే ఇలానే—" గాద్గదికమయిన స్వరంతో శశిరేఖ గబగబా లోనికి పోయింది.

ఆ తల్లిదండ్రులకు నోటమాట రాలేదు! అవాక్కయి అట్లానే నిలబడిపోయారు–కొంత సేపటిదాకా!

× × ×

తల్లిదండ్రుల ముందు అలా అన్నదేగాని శశిరేఖకు నమ్మకం లేదు. తనకు నచ్చిన వ్యక్తి కట్నం లేకుండా

రచన;
శ్రీ అత్తివిల్లి బాలసుబ్రహ్మణ్యం

తన్ను చేసుకుంటాడని. కాలేజి చదివిన రోజుల్లో తల్లిదండ్రులకు లొంగిపోయి ప్రకాశరావు తన్నెట్లు తిరస్కరించాడో ఆమింకా మరువలేదు. నిన్న మొన్నటి దాకా తనతో 'క్లోజ్'గా తిరిగిన సూర్యనారాయణ మామయ్యకు జడిసి తనతో పూర్తిగా మాట్లాడ్డమే మానుకోడం కూడా ఆమె మరచిపోగలదా? ఏదో దేవుడు తన పట్లుండి తన శీలాన్ని రక్షించాడు గాని, లేకుంటే—?

ప్రకాశరావు ఇంటర్‌మీడియట్ చదివేరోజుల్లో పరిచయమయ్యాడు.–శశిరేఖకు కాలేజి యూనియన్ సెక్రటరీగా కంటెస్ట్‌చేస్తూ ఓట్లకోసం 'గర్ల్సురిప్రజంటేటివ్' అయిన శశిరేఖ చుట్టూ గ్రద్దలా తిరిగాడు. తన తన 'టిప్ టాప్' వేషధారణతో ఆమె నాకర్షించుకున్నాడు కూడా! తర్వాత అంతా అందరి లాగానే జరిగింది. ఇద్దరు ఒకరి నొకరు విడువలేక 'విరహ బాధ' ననుభవించడం, ఒకరికొకరు ఆశలు కల్పించుకోనడము జరిగింది. ఒకరోజు ప్రకాశరావు రాత్రి తొమ్మిదిన్నర గంటలకు శశిరేఖ ఇంటికే వచ్చేశాడు – ధైర్యంచేసి,



♦

శ్రీ విఠల్ ప్రొడక్షన్స్ & కో వారి అగ్గిభరాటా' చిత్రంలో ముక్కామల – ఎస్. వి. రామదాసు.

♦

అప్పుడు శశిరేఖ తల్లిదండ్రులు రెండో ఆటసినిమాకెళ్ళుంటిరి. ఆ విషయం తెలుసుకున్న ప్రకాశరావు చదువుకుంటున్న శశిరేఖను బలంగా తనమీదకు లాక్కోబోయాడు. ఆక్రమించుకోబోతున్న ప్రకాశరావును ఒక్క తోపు తోసింది. ఆవేశంతో, తొలి యవ్వనమైకంలో నున్న ప్రకాశరావు తిరిగి ఆమె మీదికి రాబోయాడు. శశిరేఖ తనదగ్గరున్న పుస్తకంతో బలంగా అతన్ని తలమీద కొట్టేసరికి మైకం దిగజారిన ప్రకాశరావు పశ్చాత్తాపంతో క్షమాపణ కోరుతూ ఆమెను విడిచి పెట్టాడు. తర్వాత అతనా ఊరే విడిచిపెట్టి, తన తల్లిదండ్రులున్న ఊరుపోయాడు. తర్వాత తెలియవచ్చిందేమిటంటే అతను తల్లిదండ్రులమాట కాదనలేక, ఎవర్నో వివాహం చేసుకున్నాడు. దాంతో శశిరేఖ ఊహాసౌధాలు కూలిపోయాయి. అప్పటికే ఊరంతా ఆమెకు, ప్రకాశరావుకు సంబంధ మంటగట్టింది. తల్లిదండ్రుల హెచ్చరికతో ఆమె చదువుకి అంతటితో స్వస్తిచెప్పి, ఇంట్లో కూర్చుంది. ఒక ఆర్నెళ్ళు ఇంట్లో కూర్చునేసరికి ముఖం మొత్తిందామెకు. వెంటనే తల్లిదండ్రుల అనుమతితో ఉద్యోగంలో చేరింది.

అయితే, అక్కడ తిరిగి ఆమె 'ప్రేమ సమస్య' నెదుర్కొనక తప్పింది కాదు! సూర్యనారాయణ ఆ ఆఫీస్‌లో అప్పర్ డివిజన్ గుమాస్తా. స్ఫురద్రూపి. వెనక్కి ఎగదువ్వబడిన క్రాఫింగ్‌తో, అమాయకమైన కళ్ళతో, అన్నివిధాలా అమరిన 'టకప్‌తో'—అందంగానే వుంటాడు. శశిరేఖను చూసినప్పటునుంచి ఆ యువకునిలో సంచలనం చెలరేగింది. ఆమెను తనదాన్ని చేసుకోవాలనెడి యూహా పొటమారింది. అతను అహోరాత్రులు తపించసాగాడు.

శశిరేఖ మునపట్లాలేదు. ఒకసారి దెబ్బతిందికదా- ఆమె 'సీరియస్'గా తన పనిలో తాను నిమగ్నురాలై, ఇతరులవైపు సరిగా కన్నెత్తియైన చూడడం లేదు. అయినా, ఆమె సూర్యనారాయణలో రేగిన సంచలనం గమనించింది. ఫైలందిస్తున్నప్పుడు ప్రయత్నపూర్వకంగా తన చేతివ్రేళ్ళను ఆమె చేతి వ్రేళ్లకు తగిలించడం, తనను చూడగానే ఏదో ఆవేశంతో వేడి నిట్టూర్పులు విడవడం-అంతా ఆమె గమనిస్తూంది. కాని, ఏమీ ఎరగనిదానిలా తనపని తాను జూసుకుంటూ వుండసాగింది.

చివరకు సూర్యనారాయణ తెగించాడు. ఒకనాడు బీచ్‌లో కనబడిన శశిరేఖను ధైర్యంతో మాటల్లోకి దించాడు. చివరికి తన ఉద్దేశం తెలియపరిచాడు. అంతే కాదు! ఎవరూ లేకుండా వుండడం చూసి, "శశీ," అంటూ ఆవేశంతో ఆమె చేతులుపట్టుకొని తన మీదకు లాక్కొన బోయాడు అయితే శశిరేఖ అతన్నిదూరంగా నెట్టింది. "ఈవిధమైన మీయువకుల బలహీనత నేనెఱుగుదును. చనువివ్వగానే స్వాధీనం చేసుకోబోతారు; పెళ్ళిమాటెత్తే సరికి దూరంగా పోతారు." నవ్వుతూనే అన్నది శశిరేఖ.

"లేదు, నామాట నమ్ము. అందరిలాటివాడిని కాను-నేను! తప్పకుండా నిన్ను—" అంటూ ప్రాధేయపడబోయాడు.

"అయితే, మీమాట నమ్మి ముందుగానే మీకోర్కె తీర్చాలా, నేను? ఏమిటి, మీ మాటల కర్థం?"

—శశిరేఖ సూటిగా వేసిన ప్రశ్నలకు సూర్యనారాయణ సిగ్గుతో తల వంచుకున్నాడు.

"ఆవేశం తగ్గించుకో, మిస్టర్! పెళ్లయితే ఆవేశాన్నంతా వెళ్ళగ్రక్కడానికి 'మొదటి రాత్రి' వుండనే వున్నది! ఎందుకా తొందర? త్వరగా మీ ఇంటికి వ్రాసి, మీ తల్లిదండ్రుల అభిప్రాయం కనుక్కోండి" అంటూ వెనుదిరిగింది.

ఆ తర్వాత మూడురోజులవరకు సూర్యనారాయణ శశిరేఖతో మాట్లాడలేదు. తర్వాత ఆమే అతన్ని అడిగింది. 'మన వివాహం మాటేమిటని' సూర్యనారాయణ ముఖం చిన్నబోయింది. క్షీణస్వరంతో, "నన్ను క్షమించు, శశీ! నిన్ను చూడగానే ఆవేశపడి ఏదో వాగానే కాని దైవస్వరూపుడైన మామయ్య నెదురించే శక్తి నాకు లేదు. చిన్నతనంలోనే మాతాపితృవిహీనుడనైన నన్ను దయతో పెంచి, పెద్దచేసి-యీవిధంగా నా కాళ్ళ మీద నేను నిలబడగలేలా చేశాడు. మామయ్య. అటువంటి దయాస్వరూపుణ్ణెదురించి నిన్ను వివాహ మాడలేను; నామీదే ఎన్నో ఆశలు పెట్టుకొని, నన్ననవతరమూ ఆరాధిస్తూన్న మామయ్య కూతురు కల్యాణి

ఆశాభంగం గావించలేను. నేనశక్తుణ్ణి, శశీ! ఐయాం వెరీసారీ!" అన్నాడు.

ఆ అధ్యాయం ముగిసి పోయింది,

× × ×

"అయ్యగారు పిలుస్తున్నారమ్మా!"

—టైప్ మెషిన్‌మీద చకచకా పని చేసుకు పోతున్న శశిరేఖ ఏకాగ్రతకు భంగం కలిగించాయి. ప్యూన్ రామయ్య పలుకులు. పని కట్టబెట్టి, 'మేనేజర్' అని వున్న రూంలోనికి వెళ్ళింది శశిరేఖ.

అది విశాలమైన గది. పైన పంకా తిరుగుతోంది; ఆ గాలికి 'పేపర్ వెయిట్' క్రిందనున్న కాగితాలు 'టపటప' కొట్టుకుంటున్నాయి. ఒక రివాల్వింగ్ చైర్‌లో కూర్చొనున్నాడు మేనేజర్ సీతారామయ్య. అతనికి సుమారు నలభై అయిదేళ్ళుంటాయ్. భార్య పోయింది. పిల్లలులేరు. గంభీరమైన ముడుతలుపడిన విగ్రహమాతనిది! జుత్తంతా సగం పైన నెరసిపోయింది. అయినా 'రెయాన్ సూట్'లో ఠీవిగా వున్నాడతను!

"ఎందుకో పిలిచారట?" శశి వినమ్రంగా అడిగింది.

"అవును, మిస్ శశీ! పిలిచాను. ఒకమాటడగాలని ఇలాపిలిచాను.ఇహేవ్ యూ టేక్‌నో అబ్జెక్షన్—సాయంత్రం అయిదింటికి 'టీ'కి మా ఇంటికొస్తావని ఆశిస్తాను!"

—పేపర్‌వెయిట్ గిరగిర తిప్పుతూ పలికిన సీతారామయ్య మాటలకు శశిరేఖ అదిరిపడింది. ఏమిటీ నూతన పరిణామం? నిజంగా మేనేజర్ తన్ను 'టీ' కాహ్వానించడం గొప్ప సంగతే! కాని దీని పరిణామం—?

"ఏమిటి, శశీ! ఆలోచిస్తున్నావ్? రాడానికిష్టం లేదా?"

"లేదు... లేదు, సార్! వస్తాను. తప్పకుండా—"

"గుడ్. అయితే అయిదింటికి ఆఫీసు విడవగానే సిద్ధంగా వుండు. నా కార్లో తీసుకెళతాను."

"యస్, సర్!

× × ×

శరవేగంతో పయనిస్తున్న ఆ డాడ్జ్ కారు ఒక పెద్ద భవనం ముందు 'సడెన్ బ్రేక్'తో ఆగిపోయింది ఆ భవనం ముందు విశాలమైన ఆవరణలో వివిధరకాలైన అందమైన వృక్షాలతో గూడిన 'ఫెన్సింగ్' చూడ ముచ్చటగా వుంది.

సీతారామయ్య కారు డ్రైవర్‌కప్పగించి, శశిరేఖతో లోనికి పోయాడు.

ఒక విశాలమైన రూంలోకి ప్రవేశించారిద్దరూ. అది డ్రాయింగ్ రూమ్. ఫ్లోరంతా అందమైన కార్పెట్ పరచి వుంది. పైన సీలింగ్ ఫాన్స్ గిరగిర తిరుగుతున్నాయి. టీపాయ్‌మీద 'ఫ్లవర్ వాచ్' అందంగా వుంది.

సీతారామయ్య మెత్తని దిండు పరచిన ఒక చెయిర్ మీద ఆశీనుడౌతూ, శశిరేఖకు వేరొక చెయిర్ చూపించి కూర్చోమన్నాడు.

నౌఖరు 'ట్రే'లో తెచ్చిన సువాసనలు వెదజల్లుతూన్న చక్కటి కాఫీ ఇద్దరూ పుచ్చుకున్నారు.

శశిరేఖ దిగ్భ్రమతో ఆ ఇల్లంతా కలయజూస్తోంది. 'ఇంత గొప్పింటికి సర్వాధికారిణి అయిన గృహిణి ఎంత అదృష్టవంతురాలు?' ఆలోచిస్తూంది.

కొన్ని నిముషాలు గడిచాయి.

సీతారామయ్య, శశిరేఖ అందమైన ముఖం కేసి తదేకంగా జూస్తూ, ఇక ఆపుకోలేక, "ఈ భవనానికి యజమానురాలవుతావా; శశీ?" అంటూ ప్రశ్నించాడు.

శశిరేఖ 'థ్రిల్లి' పడింది. మొదట్లో అర్థం కాలేదామెకు. అర్థమైనాక క్షణకాలం తన్ను తానే నమ్మలేకపోయింది.'ఇది కలా, నిజమా? తనకంతటి అదృష్టమా?',

"ఏం శశీ? నేను వయసు మీరిన వాణ్ణని సంశయిస్తున్నావా?" నవ్వుతూ ప్రశ్నించాడు సీతారామయ్య.

"వయసుమీరినవ్యక్తి! నిజమే! సీతారామయ్య వయసు మళ్ళినవాడే! కాని, వయసున్న యువకులు తన్ను ఏనాటికైనా పెళ్ళాడుతారా? లేదు! వారు కట్నపిశాచి కాహుతై' పోతున్నారు. వారేనాటికైనా 'సంతలో వస్తువు'లా అమ్ముడైపోతారేగాని, తాము కోరుకున్న అందమైన సౌశీల్యవంతురాల్ని మాత్రం వివాహమాడలేరు. కాబట్టి తనకు వాళ్ళు ఎండమావులు! కాని, అనుకోకుండా వచ్చిన అదృష్టాన్నెందుకు కాలదన్నుకోవాలి? సీతారామయ్య వయసు

# అమరసందేశము!

= డాక్టర్ డి. సూర్యభగవానులు =

'స్వర్గమునకన్న ననుగన్న జననికన్న
సర్వ మంగళకరము నా జన్మభూమి.'

అని పాడుతూవుంటే- టెలిగ్రామం వచ్చింది మాధవరావుకు :

'యుద్ధం ఆరంభమయింది! వెంటనే మీ తోడి సైనికుల్తో కలసి రావలసింది' అని. భార్యతో చెప్పాడు: 'నేను యుద్ధానికి వెళ్లాలి' అని.

'యుద్ధం! అని స్థగిత అయింది.

ఒకసారి ఆ భయానక మారణ హోమాలు, విషవాయువులు, యుద్ధ ధ్వనులు, గుండ్లు, ప్రేలుడులు, బాధలు, రక్తపాతాలు, పీనుగుల పెంట కళ్ల వెంట,గిర్ మని తిరిగాయి.

ఇంత జరుగుతున్నా ఆ ఏళ్ల బిడ్డకు ఏమీ తెలియదు పాపం!

× × ×

కడసారి చూపుతో తన ఆరేళ్ల బిడ్డను, భార్యను వదలి తోడి సైనికుల్ని కలుసుకున్నాడు.

× ×

ఇక ఆమెకు యీ ప్రపంచమంతా కృత్రిమమని నిరాదరణీయమని అనిపించింది. తన భర్త తన కళ్లకు కరువైనప్పటినుంచి యీ ప్రపంచం శూన్యం అనిపించింది. మరి ప్రపంచమంతా తన భర్తే అనుకున్నప్పుడు అతను లేని జీవితం శూన్యంకదూ!

× × ×

తన ప్రియున్నీ తన్నూ నిర్దయతో వేరు పరిచిన యుద్ధాన్ని తలపోసింది. ఆ వచ్చిన కొంచంసేపు టెలిగ్రాంను ముక్కలుచేసింది. కాని ప్రయోజనం?

× × ×

ఆమె నిరాశా జీవితానికి తన ప్రియుని ప్రతిరూపం పుత్రుడు సంజ వెలుగు అయ్యాడు. కాని, ఆ వెలుగులో ఎంతకాలమని జీవించగలదు జీవచ్ఛవంగా.

× × ×

కొన్నాళ్ళకు తన భర్త మాధవరావు విజయోత్సాహంతో గుమ్మం త్రొక్కాడు రేడియోలో వినిపిస్తూంది.

When you go home
Tell them and say
For your tomorrow
We gave our to day

ఇల్లు చేరిన నాడు మీరిట్లు చెప్పు!
డొర! త్యజియించితిమి ఆత్మహర్ష మంద
వర్తమానంబు మీ భవిష్యత్తుకొఱకు
తెలివిమై దానినిక తీర్చిదిద్దుకొనుడు.

(యుద్ధ డైరీలో ఒక పుట)

---

మళ్ళిన వాడైతే అవుగాక! అతన్ని పెళ్ళాడ్తే తనకెంత గౌరవం! ఎంత హోదా!! కారులో షికార్లు, డిన్నర్లకు ఆహ్వానాలు, మంచి మంచి రకరకాలైన దుస్తులు, రుచికరమైన ఆహారాలు, ఫస్ట్‌క్లాస్ 'రిజర్వ్‌డ్' సినిమా 'షో' లూ! ఒక్కటేంటి?-అన్నీ తనకు లభ్యమౌతాయి!! అంతా తనకు బ్రహ్మరథం పడ్తారు!!!"

"తొందరలేదు, శశీ! మీ తల్లిదండ్రులతో ఆలోచించే నీ నిర్ణయాన్ని నాకు దెలుపు-" సీతారామయ్య పలికాడు; నలభై అయిదేళ్ల వ్యక్తైనా పాతికేళ్ల యువతికి లోబడక తప్పలేదు!

"ఆలోచనదేనికి, సీతారామయ్యగారూ! ఇదే నా 'తుదినిర్ణయం' మా వాళ్లతో ఆలోచించాల్సిన అవసరమే లేదు. నా అభిప్రాయమే వారి అభిప్రాయం!" దృఢంగా, నమ్మకంగా పలికింది శశిరేఖ.

"నిజంగానా, శశీ! అయితే నేనెంత అదృష్టవంతుణ్ణి! నువ్వంగీకరించలేమోనని భయపడ్డాను—"అని నలభై అయిదేళ్ల సీతారామయ్య నిర్ణయం వెనుక జరిగిన బాధల గాథలు, పాపం-శశికేం తెలుసు?

తలిదండ్రుల సమక్షాన పెద్దల ఆశీర్వచనాలతో శశిరేఖ, సీతారామయ్యగారి భార్య అయింది. కట్నపిశాచి కష్టమూ తొలిగిపోయింది.

యవ్వనం, వృద్ధాప్యాన్ని పెనవేసుక పోయింది!!